క్లుప్తంగా

ఎల్వోసీ అందజేత



భిక్కనూరు: మండల కేంద్రానికి చెందిన విద్యార్థిని వైద్య చికిత్సకు అవసరమైన రూ.5 లక్షల ఎల్వోసీని ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ ఆదివారం అందజేశారు. ఈ నెల మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రం సమీపంలో జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో భిక్కనూరు మండల కేంద్రానికి చెందిన జీపీ వార్డు సభ్యుడు బల్యాల సిద్ధరాములు మృతి చెందగా.. ఆయన భార్య మాధవి, డిగ్రీ చదువుతున్న సుష్మలకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స చేయిస్తున్నారు. విద్యార్థిని సుష్మ రెండు కాళ్లకు తీవ్రగాయాలయ్యాయి. బాధిత కుటుంబం నిరుపేద కావడంతో భిక్కనూరు సర్పంచ్ తున్కి వేణు ఈ విషయాన్ని గంప గోవర్ధన్ దృష్టికి తీసుకెళ్లాడు. ఈ విషయాన్ని సీఎం కేసీఆర్‌కు నేరుగా గంప గోవర్ధన్ వివరించగా వెంటనే ఎల్వోసీని మంజూరు చేశారు.

కాంగ్రెస్ కరపత్రాల పంపిణీ



పిట్లం(జుక్కల్): మండల కేంద్రంలో ఆదివారం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మండల కేంద్రంలోని 2, 15వ వార్డులలో గడప గడపకు వెళ్లి ప్రజలతో మాట్లాడి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి, ప్రజలకు అందించిన పథకాలను వివరించి కాంగ్రెస్ పార్టీ కరపత్రాలను అందజేశారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. నాయకులు అద్నాన్ మహి, సుధాకర్, సాయి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

'ప్రజలు అప్రమత్తంగా ఉండాలి'

నస్రుల్లాబాద్(బాన్సువాడ): మండలంలో సైబర్ నేరాలకు గురై పలువురు వ్యాపారులు రూ.లక్షల్లో నష్టపోయినట్లు 'పెట్టుబడి పేరిట మోసం' అనే శీర్షికన సాక్షిలో ప్రచురితమైన కథనానికి పోలీసులు స్పందించారు. నష్ట పోయిన వారి వివరాల సేకరించే పనిలో పడ్డారు. ఆన్‌లైన్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కేవలం చదువుకుని స్మార్ట్ ఫోన్లు వాడుతున్న వారే టార్గెట్ అవుతున్నారని, థర్డ్ పార్టీ యాప్‌లను అన్‌ఇన్‌స్టాల్ చేయాలని, సోషల్ మీడియాలో వచ్చే యాడ్‌లను నమ్మి పెట్టుబడులు పెట్టవద్దని ఏఎస్సై వెంకట రావు సూచించారు.

క్రీడా దుస్తుల వితరణ



రాజంపేట: ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ కుమారుడు గంప శశాంక్ ఆదేశాల మేరకు ఆదివారం బీఆర్ఎస్ మండల యూత్ నాయకుల దాగ్గారి నరేష్ ఆధ్వర్యంలో ఆదివారం పలువురు యువకులకు క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. క్రీడలను ప్రోత్సహించేందుకు ఈ దుస్తుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నరేష్ తెలిపారు. కార్యక్రమంలో జింక భాస్కర్, గడ్డమీది స్వామి తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా మధుకర్



మద్నూర్(జుక్కల్): డోంగ్లీ మండల సర్పంచ్‌ల ఫోరం నూతన అధ్యక్షుడిగా లింబూర్ సర్పంచ్ మధుకర్ పటేల్ ఎన్నికయ్యారు. ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే హన్మంత్ సింధే ఆధ్వర్యంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడిని నియమించారు. మండల సర్పంచ్‌లను అందరిని కలుపుకొని పోవాలని ఎమ్మెల్యే సూచించారు. పార్టీ పటిష్టత కోసం పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. అనంతం ఎన్నికైన వారిని సన్మానించారు.

మహిళా మోర్చా అసెంబ్లీ కన్వీనర్‌గా పావని



భిక్కనూరు: బీజేపీ కామారెడ్డి నియోజకవర్గ అసెంబ్లీ మహిళా మోర్చా కన్వీనర్‌గా జంగంపల్లి గ్రామానికి చెందిన చెన్నప్పగారి పావని నియమితులయ్యారు. అలాగే బీజేపీ మహిళ మోర్చ మండల అధ్యక్షురాలిగా మల్లు లక్ష్మిని నియమించారు. ఈమేరకు వారికి మహిళా మోర్చా అధ్యక్షురాలు సంధ్య నియామకపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు రమేశ్‌రెడ్డి, నేతలు గణేశ్‌రెడ్డి, ఏక్‌నాథ్, రవీందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌కో.. జరదేఖో!

- కన్నారెడ్డి గ్రామంలో ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్
- ఎర్రకుంటతండాలో కిందికి వేలాడుతున్న కరెంట్ వైర్లు
- పట్టించుకోని అధికారులు



కన్నారెడ్డి గ్రామంలో ప్రధాన రోడ్డులో తక్కువ ఎత్తులో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): కన్నారెడ్డి గ్రామంలో ప్రధాన రోడ్డు పక్కన స్తంభానికి ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా ఉంది. సగానికి విరిగిన విద్యుత్ స్తంభానికి తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద తరుచూ మంటలు వస్తున్నాయని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. దీంతోపాటు ట్రాన్స్‌ఫార్మర్ సమీపంలోనే పాఠశాల ఉంది. విద్యార్థులు పాఠశాలకు వెళ్లేటప్పుడు, వచ్చేటప్పుడు తక్కువెత్తులో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ పక్క నుండే వెళ్తుంటారు. విరిగిన స్తంభం పక్కనే నూతనంగా ఏర్పాటు చేసిన స్తంభానికి ట్రాన్స్‌ఫార్మర్‌ను మార్చాలని పలుమార్లు ట్రాన్స్‌కో అధికారులకు విన్నవించినా వారు స్పందించడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

ఎర్రకుంటతండాలో..

ఎర్రకుంటతండాలో ఇళ్ల మధ్య ఉన్న విద్యుత్ వైర్లు కిందకు వేలాతూ ప్రమాదకరంగా ఉన్నాయి. కిందికి వేలాడుతున్న వైర్లు తరుచూ ఒకదానికొకటి తగిలి మంటలు వస్తున్నాయని తండావాసులు భయాందోళ చెందుతున్నారు. వైర్లు ఒకదానికొకటి తగలకుండా ఉండేందుకు వారు వైర్ల మధ్య తాత్కాలికంగా కర్రలను ఏర్పాటు చేశారు. ప్రమాదకరంగా కిందకు వేలాడుతున్న వైర్లను సరిచేయాలని తండావాసులు కొరుతున్నారు.



ఒకదానికొకటి తగలకుండా వైర్ల మధ్య ఏర్పాటు చేసిన కర్ర



ఎర్రకుంటతండాలో కిందికి వేలాడుతున్న కరెంట్ వైర్లు

గిరిజనుల స్థితిగతులు మారలేదు



మాట్లాడుతున్న బద్యా నాయక్

పిట్లం(జుక్కల్): స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు అవుతున్నా దళిత గిరిజనుల స్థితిగతులు మారలేదని, ముఖ్యంగా విద్య, ఉద్యోగ రంగాలలో ఇంకా దూరంగానే ఉన్నారని ఆలిండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు బద్యా నాయక్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని సాయి గార్డెన్‌లో ఆదివారం ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అయ్యాల సంతోష్ అధ్యక్షతన దళిత గిరిజన ఆత్మగౌరవ సభ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న బద్యా నాయక్ మాట్లాడుతూ.. విద్య, ఉద్యోగ, రిజర్వేషన్లు, భూమి, రాజ్యాంగ హక్కుల పరిరక్షణకై ఈ ఆత్మగౌరవ సభను నిర్వహించుకున్నట్లు పేర్కొన్నారు. విద్యా ఉద్యోగాలలో రిజర్వేషన్లు కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. దళిత, గిరిజన రాష్ట్ర అధ్యక్షుడు పెంట అంజయ్య, ప్రధాన కార్యదర్శి దానయ్య, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు అంజిరెడ్డి, బహుజన సంఘాల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు మారంపల్లి లక్ష్మీ నారాయణ, దళిత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మున్నూరు కాపు సంఘం మండల కమిటీ ఎన్నిక



ఎన్నికైన మున్నూరు కాపు సంఘం సభ్యులు

బీబీపేట: మండల మున్నూరు కాపు సదర్ సంఘం మండల కమిటీని మండల కేంద్రంలో ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా భూమయ్య, ఉపాధ్యక్షులుగా రవి, లింగం, ప్రధాన కార్యదర్శిగా ఉప్పు మహేష్, సహాయ కార్యదర్శిగా ఎల్లం, తదితరులు ఎన్నికయ్యారు.

ఉగ్రవాయి అంబేడ్కర్ సంఘం..

కామారెడ్డి రూరల్: ఉగ్రవాయి గ్రామ అంబేడ్కర్ సంఘ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తాడ్వాయి శంకర్, ప్రధాన కార్యదర్శిగా మంత్రి భాను, ఉపాధ్యక్షులుగా ఉమ్మని రాజేష్, మరిపల్లీ బాలరాజు, కోశాధికారిగా మరిపల్లి కళ్యాణ్, సహాయ కార్యదర్శులుగా మంత్రి రాజారాం, దామెర రాజు ఎన్నికయ్యారు.

బీజేపీ అధికారంలోకి వచ్చేలా కృషి చేయాలి



బీపీ హరీష్‌ను సన్మానిస్తున్న బాణాల లక్ష్మారెడ్డి

ఎల్లారెడ్డి : రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని కర్ణాటక రాష్ట్రం ధవనగిరి జిల్లాకు చెందిన బీజేపీ ఎమ్మెల్యే బీపీ హరీష్ అన్నారు. ఆదివారం ఎల్లారెడ్డి పట్టణంలోని వీకేవీ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన బీజేపీ పదాధికారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ఇంటింటికి ప్రచారం చేయాలని సూచించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాణాల లక్ష్మారెడ్డి, నాయకులు రాంరెడ్డి, పైలా కృష్ణారెడ్డి, ఎస్ఎన్ రెడ్డి, దేవేందర్, బాలకిషన్, బాపురెడ్డి, పోచయ్య, సతీష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

డబుల్ ఇంజన్ సర్కార్ రావడం ఖాయం



బీజేపీలో చేరుతున్న గర్గుల్‌కు చెందిన మహిళలు, వివిధ పార్టీల నాయకులు

- కామారెడ్డి బీజేపీ అసెంబ్లీ ఇన్‌చార్జి కాటిపల్లి వెంకటరమణా రెడ్డి

కామారెడ్డి రూరల్/కామారెడ్డిటౌన్: వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో, కేంద్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ రావడం ఖాయమని కామారెడ్డి బీజేపీ అసెంబ్లీ ఇన్‌చార్జి కాటిపల్లి వెంకటరమణా రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు ఆదివారం ఆయన సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి బీజేపీలోకి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తుందని ఆరోపించారు. రాష్ట్రంలో అరాచక పాలనను అంతమొందించేందుకు పెద్ద ఎత్తున బీజేపీలో చేరుతున్నారని అన్నారు. ఉద్యోగాలు భర్తీ చేయకుండా నిరుద్యోగుల జీవితాలతో ప్రభుత్వం చెలగాట మాడుతుందని విమర్శించారు. బీజేపీలో యువతకు ప్రాధాన్యం ఇస్తుందన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కుల సంఘాల బలోపేతానికి కృషి

కామారెడ్డి రూరల్/కామారెడ్డిటౌన్: కుల సంఘాల బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని బీజేపీ నేత వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని అడ్లూర్ ఒకటవ వార్డులో మున్నూరుకాపు సంఘ భవన నిర్మాణానికి, అలాగే కామారెడ్డి మండలం శాబ్దిపూర్‌లో గౌడ సంఘం కల్యాణ మండపానికి భూమి పూజ చేశారు. శాబ్దిపూర్ తండావాసుల ఆహ్వానం మేరకు సేవాలాల్ గుడి స్లాబ్ సీసీ పనులను రమణారెడ్డి ప్రారంభించారు. అలాగే బీబీపేట మండలం శివారు రాంరెడ్డిపల్లిలో ఎస్సీ మాల సంఘం సభ్యుల కమ్యూనిటీ భవనానికి ఆదివారం బీజేపీ వెంకటరమణారెడ్డి చేతుల మీదుగా భూమిపూజ చేశారు.



అడ్లూర్‌లో మున్నూరుకాపు సంఘ భవన నిర్మాణానికి భూమి పూజ చేస్తూ..



బీబీపేట: శివారు రాంరెడ్డిపల్లిలో..

'రోడ్ల మంజూరు ఎలక్షన్ల కోసమే'



మద్నూర్(జుక్కల్): జుక్కల్ నియోజకవర్గానికి ఇన్ని సంవత్సరాలుగా మంజూరు కాని రోడ్లు ఎలక్షన్ల ముందే ఎలా మంజూరవుతున్నాయని బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కృష్ణ పటేల్ ప్రశ్నించారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. మూడు సార్లు ఎమ్మెల్యే అయిన హన్మంత్ సింధేకు ఇన్ని సంవత్సరాలుగా గుర్తుకురాని పలు గ్రామాల రోడ్ల నిర్మాణం ఇప్పుడే ఎందుకు గుర్తుకొచ్చిందని అడిగారు. కేవలం ఎన్నికల కోసమే నిధులు మంజూరు చేసుకొచ్చామని బీఆర్ఎస్ నాయకులు చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఆయా గ్రామాలపై నిజంగానే ప్రేమ ఉంటే ఎన్నికలకు ముందే నూతన రోడ్లు నిర్మించి చూపించాలని ప్రశ్నించారు.

సంక్షిప్తం

ఉచిత కంటి వైద్య శిబిరానికి అపూర్వ స్పందన

సదాశివనగర్(ఎల్లారెడ్డి): అడ్లూర్ఎల్లారెడ్డిలో ఆదివారం మదన్ మోహన్ రావు ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి అపూర్వ స్పందన లభించింది. ఈ సందర్భంగా అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ట్రస్ట్ ప్రతినిధులు ఇర్షాదొద్దిన్‌పాల్గొన్నారు.

సస్పెండైన వీఆర్ఏల్ని విధుల్లోకి తీసుకోవాలి

కామారెడ్డి అర్బన్: జిల్లాలో వివిధ కారణాలతో సస్పెండ్ అయిన ఆరుగురు వీఆర్ఏలను తిరిగి విధుల్లోకి తీసుకుని వారికి వివిధ శాఖల్లో కేటాయించిన పోస్టింగ్‌లో చేరడానికి వీలు కల్పించాలని సదాశివనగర్ జెడ్పీటీసీ మాజీ సభ్యుడు రాజేశ్వర్ రావు, కలెక్టర్ జితేశ్ వి పాటిల్‌కు విజ్ఞప్తి చేశారు. కాగా సస్పెండ్ అయిన వీఆర్ఏల విషయం రాష్ట్ర స్థాయిలో నిర్ణయం తీసుకుంటున్నందున సీసీఎల్ఏకు రాసినట్లు కలెక్టరేట్ ఏవో మన్సూర్ అలీ పేర్కొన్నట్లు రాజేశ్వర్‌రావు తెలిపారు.

కొనసాగుతున్న పార్ట్‌టైం స్వీపర్ల రిలే దీక్షలు

కామారెడ్డి రూరల్: పార్ట్ టైం స్వీపర్లను రెగ్యులరైజ్ చేయాలని కామారెడ్డి ఆర్డీవో కార్యాలయం ఎదుట చేపట్టిన రిలే దీక్షలు ఆదివారం నాటికి 56వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 40 ఏళ్ల నుంచి పని చేస్తుంటే కేవలం రూ.4 వేల వేతనం ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు ఉద్యోగ భద్రత కల్పించి రూ. 27 వేల వేతనం చెల్లించాలన్నారు. చనిపోయిన స్వీపర్ల స్థానంలో వారసులను నియమించాలన్నారు. విద్యార్హత ఉన్నవారికి అటెండర్‌లుగా నియమించాలన్నారు. పార్ట్‌టైం స్వీపర్లు బాలయ్య, శివలింగం, సిద్దిరాములు, సాయన్న, సరోజన తదితరులు పాల్గొన్నారు.

జీపీ ఈవోపై కాంగ్రెస్ నేతల ఆగ్రహం

భిక్కనూరు: మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతిని నిర్వహించకపోవడంపై భిక్కనూరు జీపీ ఈవో సదాశివ్‌పై కాంగ్రెస్ నేతలు ఆదివారం ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ సీనియర్ నేత మాజీ ఉప సర్పంచ్ దుంపల మోహన్‌రెడ్డితో పాటు పలువురు కాంగ్రెస్ నేతలు ఈవో సదాశివ్‌కు ఫోన్ చేసి ఈ విషయమై ప్రశ్నించారు. పొరపాటు జరిగిందని, పని ఒత్తిడి వల్ల మరిచిపోయినట్లు వారికి సర్ది చెప్పారు. వెంటనే కాంగ్రెస్ నేతలు శాంతించి రాజీవ్ గాంధీ విగ్రహాన్ని శుభ్రం చేసి జయంతి నిర్వహించారు.

రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు

మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతిని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లాలో పలుచోట్ల ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన దేశానికి చేసిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. – సాక్షి నెట్‌వర్క్



బాన్సువాడలో.. కాంగ్రెస్ నేత కాసుల బాలరాజు



మాచారెడ్డిలో..



బీబీపేటలో ..



రెడ్డిపేటలో..



ఎల్లారెడ్డిలో రాజీవ్ చిత్రం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



జుక్కల్‌లో పండ్లు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నేత తోట లక్ష్మీకాంతరావు



ఎల్లారెడ్డిలో నివాళులర్పిస్తున్న పీసీసీ ఉపాధ్యక్షుడు మదన్‌మోహన్

రక్తదానం చేసిన ఉపాధ్యాయుడు



సదాశివనగర్(ఎల్లారెడ్డి): ధర్మారావ్‌పేట్ ఉన్నత పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు కృష్ణాకర్ రావు రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారు. కామారెడ్డి పట్టణానికి చెందిన శాంత అనే మహిళకు ప్లేట్‌లెట్స్ అత్యవసరం ఉండడంతో రక్తాన్ని దానం చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఇప్పటి వరకు 22 సార్లు రక్తాన్ని దానం చేసినట్లు తెలిపారు. ఏ సమయంలోనైనా ఎవరికైన రక్తాన్ని దానం చేయడానికి తాను సిద్ధంగా ఉన్నానన్నారు.

సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం



మాట్లాడుతున్న సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్

కామారెడ్డి టౌన్: రాష్ట్రంలో ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొంగల వెంకట్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ఆయన మాట్లాడారు. ఎన్నో రోజుల నుంచి ఎదురుచూస్తున్న ఉపాధ్యాయుల ప్రమోషన్, బదిలీలను చేపట్టి న్యాయం చేయాలన్నారు. ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని కోర్టులో కేవియట్ దాఖలు చేసి సమస్యను పరిష్కరించాలని కోరారు. జీవో నెంబర్ 317లో నష్టపోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలన్నారు. జిల్లా అధ్యక్షుడు బాదావత్ ప్రవీణ్ నాయక్, జిల్లా వర్కింగ్ అధ్యక్షుడు సంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్‌గా ఎంపిక



బీబీపేట: స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ఆదివారం విడుదల చేసిన ఫలితాల్లో ఉప్పర్‌పల్లి గ్రామానికి చెందిన నర్సగోని అనిల్‌గౌడ్ జనరల్ డ్యూటీ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యాడు. 2022 సెప్టెంబర్‌లో విడుదల చేసిన నోటిఫికేషన్ ఆధారంగా దరఖాస్తు చేసిన ఆయన పరీక్ష, 5 కి.మీ పరుగు, ఫిజికల్ టెస్టులు, మెడికల్ టెస్టులు పూర్తి కావడంతో అందులో ఎంపికైనట్లు అనిల్‌గౌడ్ తెలిపారు. అంతే కాకుండా అస్సాం రైఫిల్స్‌లో ఆయన జనరల్ డ్యూటీ ఉద్యోగం చేయనున్నట్లు తెలిపారు. ఈ నెల 30న అస్సాంలో ఉద్యోగంలో బాధ్యతలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు.

రైతులకు గొర్రెల పంపిణీ



బిచ్కుంద(జుక్కల్): ప్రభుత్వం రాయితీపై గొల్ల, కుర్మలకు పంపిణీ చేస్తున్న గొర్రెలను ఆదివారం రాజుల్లాలో ఎంపీపీ అశోక్ పటేల్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. ఆర్థికంగా వెనకబడి ఉన్న గొల్ల, కుర్మలను ఆదుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం గొర్రెల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారంచుట్టిందన్నారు. గొర్రెలు తీసుకున్న రైతులు ఆర్థికంగా ఎదిగి అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ ఏడీఏ భాస్కరన్, బీఆర్ఎస్ నాయకులు నాల్చర్ రాజు, వెంకట్‌రావు పాల్గొన్నారు.